లోకి తెచ్చుకుంటూ.

నుదుటికి చేతులు ఆని... విచారంగా కూర్చున్న మాధవ్ దగ్గరికి వచ్చా... వెంకట్రావ్. అంత బాధలోను.. మాధవ్‌కి వెం...ట్రావ్‌ని చూస్తే జాలనిపించింది.

''పాపం వెంకట్రావ్'' అనుకో...ండా వుండలేక పోయాడు. ఆయనకేసి 'అదోలా' చూశాడు.

''ఏంటి మాధవ్! డల్‌గా వున్నావీవేళ'' అంటూ ఆప్యాయంగా పలకరిం...డు వెంకట్రావ్.

ఆయన మరీ..మరీ రెట్టి...ి అడిగేసరికి. చెప్పక తప్పలేదు మాధవ్‌కి..జరిగి...దంతా పూసగు...చ్చినట్లు చెప్పాడు. అంతా శ్రద్ధ...ా విని..చిన్నగా నవ్వుకుని చెప్పడం ప్రారంభించా...ు వెంకట్రావ్.

''చూడు మాధవ! ఈ లోకం చాలా విచిత్రమై నది. అర్థం చేసుకోవడం చాలా ...ష్టం. అందుకు ఎంతో అనుభవం కావాలి. నీకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు నలుగురికీ నీ స...మస్య చెప్పుకో. అందులో తప్పు ఏమీ లేదు. న...లుగురి నుండి సలహా స్వీకరించు. కాని చివరగా ...ర్ణయం నువ్వు తీసుకో. అంతేకాని బాధల్ని ...ుండెల్లో దాచుకుని..నీలో నువ్వే బాధపడి... ప్రయోజనం శూన్యం. భార్యలు ఉద్యోగాలు చే...నంత మాత్రాన భర్తల్ని 'జీరో'లుగా భావిస్తారన్న మాట పూర్తిగా అవాస్తవం. నేనూ మా ఆవిడ ఇ...ద్దరం ఉద్యోగాలు చేస్తున్నాం. పొద్దుటే తనని ఆఫీ...సు దగ్గర 'డ్రాప్' చేసి వస్తాను. సాయంత్రం తను ...పిల్లల్ని తీసుకుని ఇంటికి వెళుతుంది. నేను సరుకులు, కూరగాయలు కొనుక్కుని సాయంత్రం ఏడు తరువాత ఇంటికి వెళతాను. అప్పుడప్పుడు ఇంటి పనుల్లో, వంట...పనుల్లో తనకి సహాయం చేస్తుంటాను. తను వద్దంటున్నా వినకుండా!

కాంతారావ్ మెంటాలిటీ నీకు తెలీదోయ్. ఎవరైనా సంతోషంగా వుంటే చూసి ఓర్వలేడు. ప్రక్కవాడు కష్టాలు పడుతుంటే చూసి ఆనందిస్తాడు. అతడి ...గురించి, అతడి మనస్తత్వం గురించి తెలియాలంటే నీకు కాస్త టైం పడుతుంది. ఇదిగో అయిదు వేలు..తమ్ముడిని బాగా చదివించు'' అంటూ డబ్బులు అందించాడు వెంకట్రావ్.

అంతావిని నిర్ఘాంతపోయాడు మాధవ్..

★ ★ ★

మధ్యాహ్నం మూడు గంటలకే పర్మిషన్ తీసుకుని ఇంటికి చేరుకున్నాడు మాధవ్.

ఇంట్లోంచి స్వాతి మాటలు వినిపిస్తుంటే..గుమ్మం దగ్గరే ఆగిపోయాడు. ఫోన్లో మాట్లాడుతున్నట్టుంది.

''నిన్న సాయంత్రం అనవసరంగా ఆయనతో గొడవ పడ్డానే సుధా. పెళ్ళయి ఇంతకాలమైనా ఏనాడూ ఆయనతో గొడవ పడలేదు. అలాంటిది నిన్న ఆయన్ని ఎదిరించినట్లుగా మాట్లాడాను. నేను ఉద్యోగం చేస్తానని..ఆయన వద్దని! ఒక్కరి పైన ఇంత మంది ఆధారపడితే ఆ జీతం ఏం సరిపోతుంది సుధా! ఈ సంవత్సరం మా ఆడబడుచుకి పెళ్ళి చేయాలనుకుంటున్నాం. కట్న కానుకలు ఎలా తెచ్చి ఇవ్వాలి? అందుకే నేనూ ఉద్యోగం చేసి..నాలుగు డబ్బులు సంపాదిస్తానంటే ఆయనే వద్దంటున్నారు. ఆయనకి ఎదురు చెప్పలేక, ఆయన కష్టాలు చూసి బాధపడలేక నాలో నేనే సర్దిచెప్పుకుని వుంటున్నాను'' అంటోంది స్వాతి.

మెల్లగా తలుపు తట్టాడు మాధవ్. తలుపు తెరిచిన స్వాతి ఎదురుగా నిల్చున్న భర్తను చూసి నివ్వెరపోయి సాదరంగా లోనికి ఆహ్వానించింది. వేడి వేడి కాఫీ తెచ్చి ఇచ్చి.. ప్రక్కనే కూర్చుంటూ...

''సారీ అండీ! నిన్న మీతో కాస్త ఓవర్‌గా బిహేవ్ చేసాను. మీరు హ్యాపీగా వుండాలనే నేను కోరుకుంటున్నాను. రియల్లీ ఐయాం వెరీ సారీ మాధవ్'' అంది ప్రేమగా.

''సారీ చెప్పాల్సింది నువ్వు కాదు స్వాతి. నిజంగా సారీ చెప్పవలసింది నేను. నిన్ను సరిగ్గా అర్థం చేసుకోలేకపోయాను. అనవసరమైన ఆలోచనలతో ఏదేదో అనుకుని..నిన్ను, నీ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడాను. రేపే జాబ్‌లో చేరు. నీలాంటి ఉత్తమురాలు నాకు భార్యగా దొరకడం నా జన్మజన్మల అదృష్టం. ఐ లవ్ యూ స్వాతి'' అంటూ స్వాతిని మురిపెంగా దగ్గరికి తీసుకుని ప్రేమగా హృదయానికేసి హత్తుకున్నాడు మాధవ్.

-గొర్రెపాటి శ్రీను
(హైదరాబాద్)

# ఒక పగలు-ఒక రాత్రి

కనిపిస్తే కాల్చివేతకు ఆ...ర్డరు జారీ చేసాడు సూ...ర్యుడు.

రోడ్డంతా కర్ఫ్యూ పె...ట్టి తనొక్కర్తే..ఏకచ్ఛత్రాధిపత్యంగా ఆక్రమించుకుంది ఎండ. ...గించి తలలెగరేసుకొంటూ తిరిగిన వాళ్ళని వడదెబ్బ కొట్టి ఇళ్ళల్లోనికి విసిరేసింది.

పిండేసిన తడిగుడ్డల్లా ఎం...డిపోయిన దేహాలు. పెరటి ...పూవుల్ని సైతం ఊడ్చుకు తాగేసింది రాకాసి.

కుండమీద వాలిన బొండుక...కి గులక రాళ్ళేన్నేసినా దాహం తీరనే లేదు.

నీళ్ళివ్వలేక ఒట్టిపోయిన కు...ళాయిల ముందు లోటు పూడ్చలేని బడ్జెట్‌లా ఖాళీ కుండల క్యూ పెరిగిపోతో...ంది.

ఎండమంటను మించిపోయి...న కడుపుమంటని కాసిన్ని గంజినీళ్ళు జల్లి ఆర్పుకుందామని బతుకు తెరు...వుని భద్రంగా గంపనిండా పేర్చుకొని గంపెడాశతో

''కుండలమ్మో..కుండలు..''

అంటూ రోడ్డెక్కింది ఓ వ్యా...పారం.

పెరిగి పోయిన పాదరసమట్టాన్నెక్కి ఉరుమురిమి చూస్తూ మీసం మెలేసింది ఉష్ణం.

అగ్నిగుండంలాంటి దేహం...పై పాదరక్షలు లేని ఆమె అరికాళ్ళని దహిస్తోంది రోడ్డు. నడుస్తూ..నడుస్తూ..మొదలు నరికిన చెట్టులా నేలకూలింది ముసలితనం.

ముడుతలు పడ్డదేహం..మిడతలా మాడిపోయింది.

ఎండమండిన రోడ్డు మీద కుండపగిలిన చప్పుడు.

బొమ్మ చెముళ్ళు మొలిచిన సమాజం చెవులకు చేరని సవ్వడి.

''ఈ పాపం మాత్రం మనిషిదే.'' అంది. తల తెగ నరకబడ్డ మొండెం లోంచి మోడువారిన గొంతుతో మూగగా ఒక చెట్టు.

★ ★ ★

ఎవరో...? ఏవరు గొంతునొక్కారు. కీచు మంటూ ఫ్యాను సీలింగుకి ఉరేసుకుంది. స్వేచ్ఛ లభించిన దోమలు దోపిడీ దొంగలయ్యాయి. తూట్లుపడుతోన్న ఒంటిమీద మోగేది ఒకటే తాళం.

అంతవరకూ వాతేసుకుని ఒంటిని కరుచుకున్న దుప్పటి గిరాటేయబడి విరహ గీతాన్నందుకుంది.

గాలిని వెదుక్కుంటూ కిటికీ రెక్కల్ని విప్పుకుంది.

హా..అవ్వ నగరం నోటిలో కార్బన్ మోనాక్సైడ్ దుర్వాసన.

ఒళ్ళంతా పొగమారిన గాయాలతో నగరపు గాలెక్కడో దాక్కుంది. ఉక్కపోత విసిరికొడితే...పెరటి తలుపు తటాలున తెరుచుకుంది. మేడ నా కోసం మెట్లని పరిచి స్వాగత గీతం పాడింది.

చల్లని వెన్నెల కౌగిట్లో కరిగిపోదామనుకొంటే... రసాయనాల వాసన గుప్పుమంది.

నింగిలోంచి తొంగి చూస్తూ..చందమామ దొంగనవ్వు నవ్వింది.

కన్నుగీటుతూ...''పట్టణ జీవీ...నిదురపట్టని జీవీ...పద...కనీసం...వేసవి లోనైనా చల్లగా 'పల్లె'కు జారుకొందాం అన్నది.

-గరిమెళ్ళ నాగేశ్వరరావు (చోడవరం)